BHARATH SAMACHAR DIGITAL

30, సెప్టెంబర్ 2025, మంగళవారం

భారత్ సమాచార్

బీసీల రిజర్వేషన్ పై కేసు వేయడం తగదు



భారత్ సమాచార్, జనగామ జిల్లా: స్థానిక ఎన్నికల బిసి రిజర్వేషన్ లపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన బట్టింగిరి మాధవరెడ్డితో తెలంగాణ రాష్ట్ర మోకుదెబ్బ అధికార ప్రతినిధి కమ్మగాని వెంకటేశ్వర్లు ఫోన్లో కేసు ఉపసంహరణ కై మాట్లాడారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి బిసి రిజర్వేషన్లపై కేసు వేయడం తగదనీ వెంటనే మీరు కేసు వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితులలో వెనుకడుగు వేసేది లేదని బీసీల సంక్షేమ కోసం, చైతన్యం కోసం ఎంతవరకైనా వెళ్తామని కేసు వాపసు తీసుకోకపోతే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

© 2025 Bharath Samachar